
గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఫ్‌నెట్ సిబ్బంది


గాంధీజీకి నివాళులర్పిస్తున్న సీతంరాజు సుధాకర్


వెంకటేశ్వరమెట్ట గ్రంథాలయంలో ..


స్వామి వివేకానంద సంస్థ వద్ద చిన్నారుల నివాళి

మహాత్మా.. మనసా స్మరామి

సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసామార్గంలో దేశానికి స్వాతంత్య్రం సముపార్జించిన మహాత్ముని మార్గం నేటి యువతకు ఆదర్శమని వక్తలు ఉద్ఘాటించారు. గాంధీజీ ఆశయాలు నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని దక్షిణ నియోజకవర్గ పరిధిలో వాడవాడలా జాతిపితకు ఘన నివాళులర్పించారు. గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి, అంజలి ఘటించారు.

అల్లిపురం: గాంధీజీ అడుగుజాడల్లో యువత నడవాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని అల్లిపురం మెయిన్‌రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నీలమ్మవేపచెట్టు అమ్మవారి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బొర్రా విజయలక్ష్మి, బొర్రా శ్రీనివాసరెడ్డి, మాదాబత్తుల రమేష్, పచ్చిరిపల్లి రాము, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ గాంధీ విగ్రహానికి రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు రంధి గోపికృష్ణ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట మేడం నారాయణ రెడ్డి, యల్లంకి చిన్నమ్ములు, ఆడారి వెంకట మహేష్, భీశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

➡ వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయం అధ్యక్షుడు భీశెట్టి శ్రీను, వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, గ్రంథాలయం కార్యదర్శి శరగడం మోహన్, కోరిబిల్లి త్రినాథ్, సూరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొని మహాత్ముని చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

జయంతి వేళ.. గాంధీజీకి ఘన నివాళులు

డాబాగార్డెన్స్: పాతనగరంలోని స్వామి వివేకానంద సంస్థలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ పాల్గొని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ట్యూషన్ పిల్లలకు పుస్తకాలు, చాక్లెట్లు అందజేశారు. రౌండ్‌టేబుల్ సంస్థ ప్రతినిధి మక్సూద్ అహ్మద్, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యుడు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

➡ ఏవీఎస్ కళాశాల డౌన్‌రోడ్డులోని ప్రేమసమాజం కుష్టునివారణ కేంద్రంలో వృద్ధులకు అలెన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెడ్‌షీట్స్, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండీ ముజీబ్‌ఖాన్ చేతుల మీదుగా వీటిని అందజేశారు.

➡ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు కె.రవికుమార్, ఎస్.అప్పారావు, సీతామహాలక్ష్మి, వీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో..

మహారాణిపేట: కేజీహెచ్‌లో గాంధీ జయంతిని నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్త మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఏఆర్ఎంవో డాక్టర్ కె.జగదీష్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్–2 కల్పన మాళి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


అల్లిపురం మెయిన్ రోడ్డులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తదితరులు

గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం సీఎం జగన్‌తో సాకారం

మహారాణిపేట: గాంధీజీ కలలు గన్న స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమవుతోందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని 35వ వార్డులో ఇందిరా సేవా సంఘం ప్రెసిడెంట్ మహంతి గౌరీశంకర్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను పేదల చెంతకు చేర్చిన ఘనత మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో దుర్గాలమ్మ దేవస్థానం చైర్మన్ నాయన మల్లిబాబు, ధర్మకర్తలు మంగరాజు, కంటిపిల్లి వరలక్ష్మి,35వ వార్డు వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీ శంకర్, 35వ వార్డ్ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

అల్లిపురం: అల్లిపురం శాఖా గ్రంథాలయంలో గాంధీజీ చిత్రపటం వద్ద గ్రంథాలయాధికారి పీవీఎస్ రాజు నివాళులర్పించారు కార్యక్రమంలో పాఠకులు పాల్గొన్నారు.

మహారాణిపేట: స్థానిక ప్రకృతి చికిత్సాలయంలో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు. శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్, ప్రకృతి చికిత్సలయం సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. గాంధీజీ, శాస్త్రీజీ చిత్రపటాలకు జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ పూలమాల వేసి, అంజలి ఘటించారు. డాక్టర్ శిష్టా లక్ష్మినారాయణ, విశ్రాంత ప్రధాన వైద్య సంచాలకుడు డాక్టర్ జి.జగన్నాథం, డాక్టర్ శిష్టా శ్రీలక్ష్మి, బీజేపీ నాయకులు టి.గిరిజ, చొక్కాకుల రాంబాబు, మంజు జైన్, యువ మోర్చా ప్రతినిధి గేదెల శ్రీహరి, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రకృతి చికిత్సాలయంలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

సిఫ్‌నెట్‌లో..

మహారాణిపేట: ఫిషింగ్ హర్బర్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, నాటికల్, ఇంజినీరింగ్ ట్రెనింగ్ (సీఐఎఫ్ఎన్ఈటీ)యూనిట్‌లో సోమవారం గాంధీ జయంతి నిర్వహించారు. ఆదివారం ఏయూ సిబ్బందితో కలిసి స్వచ్ఛతే సేవ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సీఐఎఫ్ఎన్ఈటీ ఆఫీసు భవనం పక్కన ఉన్న సిబ్బంది క్వార్టర్స్‌ను శుభ్రం చేశారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో...

సీతమ్మధార : మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్స్ గాంధీ జయంతిని నిర్వహించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్, కె.గీతాంజలి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రేమసమాజం కుష్టు నివారణ కేంద్రంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ


హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో..


కేజీహెచ్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, కార్పొరేటర్ విల్లూరి


అల్లిపురం గ్రంథాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గ్రంథాలయాధికారి


గాంధీజీ, శాస్త్రీజీ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న రవికుమార్ తదితరులు


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన నేడు

డాబాగార్డెన్స్: విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 0891–2711725, 2566514 నంబర్లకు ఫోన్ చేయవచ్చు.

జాతీయ స్థాయి పోటీల్లో అంకుర్ ప్రతిభ


సాధించిన అవార్డుతో అంకుర్


విశాఖ విద్య: జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంగ్లిష్ స్పెల్లింగ్ పోటీల్లో నగరంలోని టింపనీ స్కూల్ విద్యార్థి తాడిపత్రి అంకుర్ ప్రతిభ చాటాడు. ఈ నెల 1న బెంగుళూరు వేదికగా ‘విజ్ నేషనల్ స్పెల్ బీ’ పోటీల్లో జరగ్గా.. అంకుర్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నాడు. దేశ వ్యాప్తంగా 6 వేల పాఠశాలల నుంచి 4 లక్షల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. పాఠశాలలు, అంతర్ పాఠశాలలు, రాష్ట్ర, మెగా ఫైనల్స్‌ను దాటి జాతీయ స్థాయి పోటీల్లో అంకుర్ పాల్గొని ఇంగ్లిష్ భాషలో తనకున్న ప్రావీణ్యంతో అందరి ప్రశంసలు అందుకున్నాడు. 12వ తరగతి చదువుతున్న అంకుర్ టింపనీ స్కూల్ కెప్టెన్‌గా కూడా వ్యవహరిస్తున్నాడు. ఈ సందర్భంగా అంకుర్‌ను పాఠశాల నిర్వాహకులతో పాటు పలువురు అభినందించారు.

విశేషంగా అన్నదానాలు


చాకలిపేటలో అన్నదానం ప్రారంభిస్తున్న నవీన్‌కుమార్

డాబాగార్డెన్స్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధనలు విశేషంగా కొనసాగుతున్నాయి. 31వ వార్డు లలితా కాలనీ చాకలిపేటలో బాల గణపతి అసోసియేషన్ సోమవారం నిర్వహించిన అన్నసమారాధనను వార్డు నాయకుడు నవీన్‌కుమార్ ప్రారంభించారు. సింగ్ హోటల్ జంక్షన్ వద్ద ఓంకార్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన అన్నసమారాధనను వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు ప్రారంభించి అన్నప్రసాదం వడ్డించారు.

‘ఏకమత ఆధిపత్యానికి తెరలేపుతున్న బీజేపీ’


జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు

సీతమ్మధార: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో ఏక మత ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు కుట్రలు పన్నుతోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి ఆరోపించారు. గాంధీ జయంతి సందర్భంగా జీవీఎంసీ దరి మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ శాంతియుత పోరాట స్ఫూర్తితో మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ హత్యకు పాల్పడిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకత్వం తీరును విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయకుండా అపహాస్యం చేస్తూ పరిపాలన సాగిస్తున్న మతోన్మాద బీజేపీని ఇంటికి సాగనంపాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఎ.జె.స్టాలిన్, ఎ.విమల, అచ్యుతరావు, కె.సత్యాంజనేయ, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుపల్లి దాతృత్వం

11 మందికి రూ.55 వేల ఆర్థిక సాయం

డాబాగార్డెన్స్: ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేదలను ఆర్థికంగా ఆదుకుంటూ అండగా నిలుస్తున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వైద్య సాయం కోసం వచ్చిన అర్జీలపై ఆయన స్పందించారు. తన సొంత నిధుల నుంచి 11 మందికి రూ.55 వేల ఆర్థిక సాయం అందించి తానున్నానంటూ భరోసా కల్పించారు. 41వ వార్డు గెడ్డ వీధిలో నివసిస్తున్న గుండుబోయిన శ్రీను పక్షవాతంతో మంచాన పట్టాడు. కుటుంబ పోషణకు రూ.5 వేలు, పోస్టాఫీస్ వీధిలో నివసిస్తున్న వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బలుసుపల్లి అమలావతి గాలిబ్లేడర్‌స్టోన్స్ ఆపరేషన్ చేసుకుని ఆర్థికంగా ఇబ్బంది పడతున్న దృష్ట్యా రూ.5 వేలు, దయాస్ వీధిలో నివసిస్తున్న గిడుతూరి వెంకటలక్ష్మి కిడ్నీ సమస్యతో బాధపడతున్న దృష్ట్యా రూ.5 వేలు, రోసిలియన్ వీధిలో నివసిస్తున్న పార్టీ కార్యకర్త కొర్లాపు కమల్‌కుమార్ కాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ కావడంతో వైద్య ఖర్చులకు రూ.5 వేల అందజేశారు. 30వ వార్డు కుమ్మర వీధిలో నివసిస్తున్న పార్టీ కార్యకర్త పెద్దపోలి కృష్ణ ఇటీవల మృతి చెందటంతో పెద్దకర్మ కోసం రూ.5 వేలు, 29వ వార్డు అంగటిదిబ్బలో నివసిస్తున్న పార్టీ సీనియర్ కార్యకర్త గిడుతూరి ఆదిలక్ష్మి కిడ్నీ సమస్యతో బాధపడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ జరుగుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణకు రూ.5 వేలు, అదే వార్డుకి చెందిన పట్నాల గోవింద్ అనారోగ్యంతో బాధపడతున్న రూ.5 వేలు, 35వ వార్డు ప్రసాద్ గార్డెన్స్‌లో షేక్ మస్తాన్‌కు వైద్య ఖర్చుల కోసం రూ.5 వేలు, అదే వార్డుకు చెందిన చిట్టి రాజు ఇటీవల చనిపోయిన దృష్ట్యా పెద్దకర్మ కోసం రూ.5 వేలు, వెలంపేటలో నివసిస్తున్న గుండె వెంకయ్యమ్మకు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆమెను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. 37వ వార్డు రెల్లివీధిలో నివాసముంటున్న ముత్యాల రామకృష్ణ ఇటీవల మృతి చెందాడు. పెద్దకర్మ కోసం అతడి భార్య వెంకటలక్ష్మికి రూ.5 వేల అందజేశారు. కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.


29వ వార్డులో పట్నాల గోవింద్‌కు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


35వ వార్డులో వెంకయ్యమ్మకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

చురుగ్గా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే


31వ వార్డులో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న బాపు ఆనంద్, నీలాపు రమణారెడ్డి తదితరులు

అల్లిపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జీవీఎంసీ వార్డుల్లో చురుగ్గా నిర్వహిస్తున్నారు. సోమవారం 31వ వార్డు అమ్మవారి వీధిలో వార్డు మండల అధ్యక్షుడు బాపు ఆనంద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నగర ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

➡ 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట–2 సచివాలయం పరిధిలో మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, వలంటీర్లు పద్మ, లావణ్య, ఆశ వర్కర్లు జ్యోతి, సూపర్ వైజర్ వాసు ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేసి టోకెన్లు అందించారు.

➡ వెంకటేశ్వరమెట్ట సచివాలయం పరిధిలో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, సచివాలయం కన్వీనర్ మాదాబత్తుల రమేష్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, వలంటీర్లు, సూపర్‌వైజరు పాల్గొని ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు.

రక్తదాన శిబిరానికి స్పందన


రక్తదాన శిబిరంలో పాల్గొన్న గోపీకృష్ణ తదితరులు

అల్లిపురం: గాంధీ జయంతిని పురస్కరించుకుని జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ భీశెట్టి గోపికృష్ణతో కలసి సభ్యులు ప్రారంభించారు. నీలమ్మవేపచెట్టు రోడ్డులోని ఓ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు, స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సుమారు వంద మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రేపటి నుంచి జిల్లాలో శౌర్య జాగరణ యాత్ర

సీతమ్మధార: యువతలో దేశభక్తి విలువలు పెంపొందించేలా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శౌర్య జాగరణ యాత్ర జిల్లాలో ఈ నెల 4 నుంచి 10 వరకు జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ విశాఖ నగర ఉపాధ్యక్షుడు నారాయణరావు తెలిపారు. గురుద్వారా దరి ఒక హోటల్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ యాత్ర దేశవ్యాప్తంగా ఐదు లక్షల గ్రామాల్లో చేపడుతున్నారన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 ఏళ్లు కావస్తున్నా సందర్భంగా యాత్ర కొనసాగుతుందని చెప్పారు. దేశభక్తుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడమే యాత్ర ఉద్దేశమని పేర్కొన్నారు. తగరపువలస, ఆనందపురం, భీమిలి, సింహాచలం, విశాఖ సిటీ, గాజువాక, స్టీల్‌ప్లాంట్, అనకాపల్లిలో యాత్ర జరుగుతుందని వివరించారు. సమావేశంలో నగర కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర మఠ్ మందిర్ టోలిపుడి పెద్దిశర్మ, టి.పి.వెంకటేశ్వర్లు, బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర కో–కన్వీనర్ విజయఫణి, రవీంద్ర పాల్గొన్నారు.

అందరి సహకారంతో కాలుష్య నియంత్రణ


ఆటోలో జీవీఎంసీ గాంధీ పార్కు వద్దకు చేరుకున్న మేయర్ హరివెంకటకుమారి


విద్యుత్ వాహనంపై చేరుకున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. నగర కాలుష్య నియంత్రణలో భాగంగా సోమవారం మేయర్ తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా ఆటోలో ప్రయాణించగా, జీవీఎంసీ కమిషనర్ విద్యుత్ వాహనంపై ప్రయాణించి జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని.. జాతిపిత, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. నగరంలో శబ్ద, వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణా, కాలుష్య రహిత వాహనాలు వినియోగించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

ఆటో చోరీ

మల్కాపురం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో చోరీకి గురైన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. అప్పన్న అనే ఆటో డ్రైవరు తన ఆటోను జ్ఞానాపురం జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ వద్ద రోడ్డు మీద పెట్టి సమీపంలోని టిఫిన్ దుకాణం వద్దకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూసేసరికి ఆటో అక్కడ లేకపోవడంతో సమీపంలో అన్ని ప్రాంతాల్లో వెతికాడు. తన ఆటో కనిపించకపోవడంతో కంచరపాలెం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా ఆటోలు నడపాలి


ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ సూరినాయుడు

అల్లిపురం: నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడపాలని ఈస్ట్ ట్రాఫిక్ సీఐ సిహెచ్.సూరినాయుడు సూచించారు. నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడీసీపీ బి.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసీపీ జాన్‌మనోహర్‌ల సారథ్యంలో కేజీహెచ్, వాచ్‌హౌస్, జగదాంబ తదితర ప్రాంతాల్లో గల ఆటో స్టాండ్ల డ్రైవర్లకు వాచ్‌హౌస్ సెంటర్‌లోని ఒక హోటల్‌లో సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఎక్కడ పడితే అక్కడ ఆపకూడదని చెప్పారు. పబ్లిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆటోలను నిలపాలని, మద్యం తాగి నడపవద్దని, పరిమితికి మించి ప్రయాణికులు వద్దని, రాంగ్ పార్కింగ్ చేయవద్దని సూచించారు. సమావేశంలో క్రైం ఎస్ఐ నెమరం బాబు, టూటౌన్ ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీలక్ష్మి, మహారాణిపేట ట్రాఫిక్ ఎస్ఐ ప్రతాప్, లక్ష్మి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

పోలమాంబ, దుర్గాలమ్మ పండగ చాటింపు


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వాసుపల్లి

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 36, 37 వార్డుల్లో వెలసిన పోలమాంబ, దుర్గాలమ్మ పండగ చాటింపు కార్యక్రమం సోమవారం చేపట్టారు. 45 రోజుల పాటు జరగనున్న పండగ ఉత్సవాల్లో భాగంగా దిగువ రెల్లివీధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డోలు చాటింపును ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో చెన్నా రవిశంకర్, గురుమూర్తి, రాజా, చెన్నా శ్రీనివాస్, వడ్డాది శివప్రసాద్, రామ్‌కుమార్, తిరుమలరావు, సుమన్, వెంకటరావు, శ్రీధర్, పూడి మధు తదితరులు పాల్గొన్నారు.